
తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

సంపుటి : 22 సంచిక : 302 | బుధవారం అక్టోబర్ 09 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్

8 లో..

ఇదండీ..కబురు..




# కొలువుల పండుగ

## DSC - 2024
11,062 ఉపాధ్యాయ నియామకాలు




## ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!

# సార్వత్రిక ఎన్నికల షాక్ నుంచి కోలుకున్న కమలం..!

**లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రౌండ్లు ముగిసేకొద్దీ భాజపాకు ఊరట లభించింది. ఈ సారి పోలింగ్ జరిగిన రెండు రాష్ట్రాల్లో కాషాయ దళం అంచనాలకు మించి రాణించింది. దీంతో ఓ రకంగా ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి కోలుకొన్నట్లైంది.**

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
ముఖ్యంగా హిందీ హార్ట్‌ల్యాండ్‌కు తాళంగా భావించే హరియాణాలో పట్టు నిలుపుకోవడం కమలం పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో ఉండటంతో.. తాజాగా హరియాణాను కోల్పోతే ఆ ప్రభావం మిగిలిన వాటిపై పడుతుందని ప్రతిపక్షాలు ఆశలు పెట్టుకొన్నాయి. కానీ, ఈ విజయంతో భాజపా ఖాతాలోకి 13వ రాష్ట్రం చేరినట్లైంది. హరియాణా విజయంతో 2029 ఎన్నికలకు సన్నాహాలను ఉత్సాహంగా ప్రారంభించాలన్న ప్రత్యర్థుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. మోదీ-షా ద్వయాన్ని




ఓడించడం అంత తేలిక కాదనే సంకేతాలను పంపింది. హరియాణా చేజారితే.. మిత్రపక్షాల సాయంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్‌డీఏ కూటమిపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశముంది. మిగతాద్ది 3 లో

# రూల్స్ పాటించకుంటే లైసెన్స్ రద్దు

## వాళ్ల పేరుతో నో రిజిస్ట్రేషన్స్



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాళ్ల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామని, వాళ్ల పేరిట భవిష్యత్తులో వాహనాలు రిజిస్ట్రేషన్స్ ఉండకుండా చేస్తామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన 8వేల మంది లైసెన్సులు రద్దు చేశామని చెప్పారు. కేంద్రం పరిధిలో ఉన్న సారథి వాహన్ పోర్టల్?లో తెలంగాణ చేరబోతోందని అన్నారు. ఇవాళ మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టామని చెప్పారు. మిగతాద్ది 3 లో

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

## యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం

## లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి

## విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్

## ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష

కబురు న్యూస్, ఖమ్మం, అక్టోబర్ 8
**విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు.**



ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. మిగతాద్ది 3 లో

# సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు

- ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ
- సిఎం రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలకు మందకృష్ణ పిలుపు

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్లేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. 03



# హరియాణా, JK ఎన్నికల ఫలితాలపై హరీశ్‌రావు కామెంట్

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీని హరియాణా ప్రజలు విశ్వసించలేదని ఈ ఫలితాలు తేల్చి చెబుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని అక్కడి ప్రజలు నిశితంగా గమనించారన్న ఆయన.. ఆ ప్రభావమే ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందన్నారు.



ఈ ఫలితాలు చూసిన తర్వాతైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని ఆరు గ్యారంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. "కశ్మీర్‌లో భాజపాను ప్రజలు విశ్వసించలేదు. హరియాణాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. ఈ రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉందనేది సుస్పష్టం" అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# హుస్సేన్ సాగర్.. మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా?



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
'చెరువుల విషయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా?' అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. గూగుల్ మ్యాప్స్ ఫీచర్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఎలా ఉందో చూద్దామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం ప్రభుత్వానికి అక్రమ నిర్మాణాలను కూల్చే దమ్ముందా? కూల్చివేతలతో ఇప్పటికే రూ.వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లింది. రూ.వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలనేది ప్రభుత్వం ఆలోచన. హుస్సేన్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ పార్టీ కారణం కాదా?" అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# నాంపల్లి కోర్టులో నాగార్జున వాంగ్మూలం

## మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 8
తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్టాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్దమని హర్యానా ప్రజలు గ్రహించారు : కేటీఆర్

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్యారెంటీల పేరుతో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఆ విషయాన్ని హర్యానా ప్రజలు గ్రహించారు అని కేటీఆర్ తెలిపారు.



# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## పాలేరులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేసిన పొంగులేటి

కబురు న్యూస్,ఖమ్మం,అక్టోబర్ 8
రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు.వరదల్లో కనివీని ఎరుగని రీతిలో ఇక్కడి



ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది.

# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

- భారీగగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,అక్టోబర్ 8: హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ,

## జల శక్తి అభియాన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ ,08

జిల్లాలో జలాశక్తి అభియాన్ క్రింద చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించడానికి కేంద్ర విద్యుత్ మంత్రి ఉప కార్యదర్శి బెంజమెన్ కరుణాకరన్ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో జలశక్తి కార్యక్రమం క్రింద వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు వివరించారు. గ్రామీణాభివృద్ధి, గ్రౌండ్ వాటర్, అటవీ, నీటి పారుదల, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా శాఖాధికారులు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ అభివృద్ధి అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆచార్య శ్రీకృష్ణ పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ అధికారిని నిఖిత, జడ్పీ సిఈఒ చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యాన అధికారిని జ్యోతి, సతీష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అతిగా కల్లు,మద్యం సేవించి వ్యక్తి మృతి...

కబురు న్యూస్,బోధన్ అక్టోబర్08..

బోధన్ పట్టణంలోని ద్యాకంగల్లి కి చెందిన బాలయ్య అనే వ్యక్తి అతిగా కల్లు,మద్యం సేవించి మృతిచెందినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బాలయ్య తన ఇద్దరు స్నేహితులతో కలిసి సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఇంటి నుంచి బయలుదేరి పట్టణంలోని ఓ కల్లు దుకాణంలో అతిగా కల్లు సేవించి, అక్కడి నుంచి నాగన్ పల్లి రోడ్డు లో గల దాబా వద్ద మద్యం సేవించారన్నారు. అనంతరం భోజనం చేసి స్పృహ కోల్పోవడం జరిగిందన్నారు. దీంతో తోటి స్నేహితులు శ్రీకాంత్, సాయిలు లు వెంటనే బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి బాలయ్య ను తీసుకొచ్చి పరీక్ష చేయించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలయ్య మృతి చెందడం జరిగిందని తెలిపారని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## పట్టాలెక్కనున్న కాజీపేట..దాదర్ రైలు

- 12వ తేదీ నుంచి నడవనున్నరైలు..
- పలుమార్లు రైల్వే మంత్రిని కోరిన ఎంపీ అర్వింద్..

కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 08 :



తొమ్మిది నెలల నుండి అయోధ్య ప్రయాణికుల కోసం రద్దు చేయబడ్డ కాజీపేట - దాదర్ (07195/96) రైలు ఎట్టకేలకు మళ్లీ పట్టాలెక్కనుంది.దీంతో నిజామాబాద్ పార్లమెంట్ లోని జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి,ఆర్మూర్,నిజామాబాద్ ప్రాంతాల నుండి వివిధ పనుల అవసరాలకు ముంబై వెళ్లనున్న ప్రయాణికుల బాధలు తప్పనున్నాయి.గత తొమ్మిది నెలల క్రితం అయోధ్య కొరకు రద్దు చేయబడ్డ ఈ రైలు నడపాలన్న డిమాండ్ గత కొంతకాలంగా వినిపిస్తోంది.ఇట్టి రైలును పునరుద్ధరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను,ఉన్నతాధికారులను పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే.గత 15 రోజుల క్రితం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీ అర్వింద్ మరో మారు రైల్వే మంత్రిని కలిసి ఎట్టి పరిస్థితుల్లో రైలు ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.దీంతో రైలు పున: ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.దానికనుగుణంగా రైల్వే ఉన్నతాధికారులు కాజీపేట -దాదర్ (07195/96) రైలును మొదట నవంబర్ 28వ తారీకు వరకు పొడిగించారు.విషయం తెలుసుకున్న అర్వింద్ ఈ రైలును నిరంతరం రెగ్యులర్ ట్రైన్ గా నడిపించాల్సిందేనని రైల్వే అధికారులను పట్టుపట్టారు.దీంతో ఎంపీ అర్వింద్ కోరిక మేరకు ఈ రైలు జనవరి 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు.తాజా ఉత్తర్వుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలిపారు.

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రంగ రంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు.

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను ఆచార సంప్రదాయంగా జరుపుకుంటూ మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బతుకమ్మలను చాలా బాగా చేసారని, పండుగలను అందరు కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి జెసి,డిఆర్ఓఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చి తెచ్చిన డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల వారికి పెద్ద బాలశిక్ష పుస్తకాలను జెసి బహుకరించారు.

# సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు

మొదటిపేజీ తరువాయి

అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు. రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా.. రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా.. వంశికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ మారి వచ్చిన వివేక్ కుటుంబంలో రెండు సీట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి వాళ్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కడియం శ్రీహరిని తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డే చెప్పారని.. సిట్టింగ్ ఎంపీ అయిన పసునూరు దయాకర్‌కు టికెట్ రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి నియామకాలు జరపవద్దని కోరామన్నారు. వర్గీకరణ లేకుండానే రేపు 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోల్పోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మాల సామాజికవర్గానికి చెందిన మల్లిఖార్జున్ ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురై పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని ... అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడుతానని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్‌ను చూసి గర్వపడుతున్నానని.. దామోదర్ రాజనర్సింహను చూసి సిగ్గుపడుతున్నా అని అన్నారు. బీసీ సమావేశాలకు హాజరై కులగణన జరిగే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని పొన్నం ప్రభాకర్ గట్టిగా చెబుతున్నారన్నారు. బీసీల ప్రయోజనాల కోసం పొన్నం ప్రభాకర్ ధైర్యంగా మాట్లాడు తున్నారని చెప్పారు. మాదిగ కోటాలో మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ మాదిగల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని మండిపడ్డారు. జాతి ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని.. లేకపోతే బయటకు రా దామోదర రాజనర్సింహ అంటూ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాంగ్మూలం

మొదటిపేజీ తరువాయి

ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్దమని హర్యానా ప్రజలు గ్రహించారు : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయి. 2029లో బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయి. తదుపరి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం. దశాబ్దం అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు. గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక( 5 గ్యారెంటీలు), హిమాచల్ ప్రదేశ్( 10 గ్యారెంటీలు), తెలంగాణ( 6 గ్యారెంటీలు) ప్రజలను గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీలు అబద్దమని హర్యానా ప్రజలు గ్రహించారని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రూల్స్ పాటించకుంటే లైసెన్స్ రద్దు వాళ్ల పేరుతో నో రిజిస్ట్రేషన్స్

మొదటిపేజీ తరువాయి

యాక్సిడెంట్ జోన్లను గుర్తిస్తామని, పాఠశాలల్లో పిల్లలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రతా వారోత్సవాలను వచ్చే నెలలో నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో వెహికిల్ స్క్రాపింగ్ పాలసీ తీసుకురానున్నామని అన్నారు. కర్నాటక, మహారాష్ట్ర విధానాలను అధ్యయనం చేసిన తర్వాత పాలసీని రాష్ట్రంలో అమలు చేస్తామని వివరించారు. 15 ఏండ్లు పైబడిన వాహనాలపై అదనపు ట్యాక్స్ విధించి అనుమతిస్తామని చెప్పారు. ఆర్టీసీలో పదిహేనేళ్లు దాటిన వాహనాలు లేవని మంత్రి క్లారిటీ ఇచ్చారు. సింగిల్ పర్మిల్ విధానంపై దక్షిణాది రాష్ట్రాల సమావేశం త్వరలోనే ఉంటుందని అన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

**- దండగమారి ప్రభుత్వంలో పస్తులే అంటూ..కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్ 8**

ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరుద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటుబాయె..? దసరా దగ్గరికి వచ్చింది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరుద్యోగులు.. చిన్నజీతాల కార్మికుల అవస్థలను పట్టించుకోండి..వెంటనే వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.

## త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

మొదటిపేజీ తరువాయి

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని,
ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎదే

## సార్వత్రిక ఎన్నికల షాక్ నుంచి కోలుకున్న కమలం..!

మొదటిపేజీ తరువాయి

ఎల్‌జేపీ, జనతాదళ్ యూ వంటి పార్టీలు సమీప భవిష్యత్తులో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కూటమిపై ఒత్తిడి పెంచే ప్రమాదం నుంచి భాజపా బయటపడినట్లైంది.

**అధికారం దక్కకపోయినా.. పుంజుకొన్న కమలం..**

మరోవైపు జమ్మూకశ్మీర్‌లోనూ ఆ పార్టీ బలమైన శక్తిగానే ఆవిర్భవించింది. గతంలో 25 సీట్లకే పరిమితమైన భాజపా ఈ సారి 29 స్థానాలను తన ఖాతాలో వేసుకొంది. నేషనల్ కాన్ఫరెన్స్ తర్వాత అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఓటింగ్ పరంగా చూస్తే అతిపెద్ద పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కంటే దీనికే అధిక శాతం ఎక్కువ ఉండటం విశేషం. భవిష్యత్తులో పొత్తులు కుదిరితే మాత్రం అధికారం అందుకోవడం తమకు ఏమాత్రం కష్టం కాదని సంకేతాలు ఇస్తోంది. ఇప్పటికే గవర్నర్ నియమించే ఐదుగురు సభ్యుల మద్దతు కమలం పార్టీకి దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో పొత్తులు లేకపోయినా.. భవిష్యత్తులో జమ్మూ ప్రాంతంలో విస్తరించాలని భావించే పార్టీలు కచ్చితంగా భాజపాతో జట్టుకట్టే అవకాశం ఉంటుంది.నియోజకవర్గాల పునర్విభజనలో జమ్మూ ప్రాంతానికి ప్రాధాన్యం పెంచడం కమలం పార్టీకి కలిసొచ్చిన అంశం. దీనికి తోడు ఎల్జీ పాలనలో వేర్పాటు వాదులను బలంగా అణచివేయడంతో కశ్మీర్‌తో పోలిస్తే.. ప్రశాంతంగా ఉండే జమ్మూలో భాజపా ఇమేజ్ బలపడింది. దీంతో కశ్మీర్ కేంద్రంగా పనిచేసే పీడీపీ, ఎన్‌సీ వంటి పార్టీలు జమ్మూకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి నెలకొంది. భవిష్యత్తులో కశ్మీర్‌లో పగ్గాలు చేపట్టే పార్టీ ఏకపక్షంగా వేర్పాటు వాదాన్ని వెనకేసుకొచ్చే పరిస్థితి ఉండే అవకాశం లేదు.

**రెట్టించిన ఉత్సాహంతో మహారాష్ట్ర, ఝూరండ్‌కు..**

మరికొన్ని రోజుల్లో మహారాష్ట్ర, ఝూరండ్‌లో కూడా ఎన్నికల నగారా మోగనుంది. ఇక్కడ భాజపాకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఇప్పటికే సర్వేలు చెబుతున్నా.. ఈ ఫలితాలు ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ మిత్రపక్షాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయవచ్చు. మహారాష్ట్రలో భాజపా ఇప్పటికే సర్వశక్తులు ఒడ్డి పోరాడేందుకు సిద్ధమవుతుంది. మరోవైపు ఝూర ండ్‌పై ఇప్పటికే భాజపా గురిపెట్టింది. ప్రధానే స్వయంగా ఇప్పటికే పలు మార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించారు. బంగ్లాదేశీయుల చొరబాట్లు, హిందువులపై దాడులు వంటి అంశాలను అక్కడ పార్టీ ఆధారంగా చేసుకొని ప్రచారం చేస్తోంది. దీనికి తోడు హేమంత్ సొరెన్ అవినీతి కేసులో అరెస్టు కావడం వంటివి కూడా ఇండియా కూటమికి ప్రతికూలంగా మారవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓ రాష్ట్రంలో అధికారం దక్కినా.. కీలకమైన హరియాణాలో రాణించకపోవడం పెద్ద ఎదురుదెబ్బనే చెప్పాలి.

# మత్స్యకార్మికుల ఉపాధి కోసం నాణ్యమైన చేప పిల్లల పెంపకం




- శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి..
- కలెక్టర్ తో కలిసి అశోక్ సాగర్ లో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే..

కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 08 :




మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి,వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు.మత్స్య అభివృద్ధి పథకం కింద 2024 - 2025 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై చెరువులు,రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎడపల్లి మండలం జానకంపేట్ లోని అశోక్ సాగర్ చెరువులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేప పిల్లలను లాంఛనంగా వదిలారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమక్షంలో చేప పిల్లల రకాలను,సైజును,నాణ్యతను పరిశీలించి,బరువును తూకం వేస్తూ,ఒక్కోటిగా వాటి సంఖ్యను క్షుణ్ణంగా లెక్కించిన మీదట చెరువులో వదిలారు.ఈ చెరువులో మొత్తం 57300 చేప పిల్లలు విడుదల చేయగా,అందులో బొచ్చ రకం 22920,రోహు రకం 28650,బంగారు తీగ జాతికి చెందిన చేప పిల్లలు 5730 ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు.ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 2.27 కోట్ల చేప పిల్లలు చెరువులలో వదలడం జరుగుతోందన్నారు.ప్రతి చోట చెరువులు,ఇతర జలాశయాలలో చేప పిల్లలను వదిలే ముందు మత్స్య కార్మిక సంఘాల సభ్యులు తప్పనిసరిగా వాటి నాణ్యతను పరిశీలించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగానే చేప పిల్లలు కేటాయించబడినాయా? లేదా? అన్నది జాగ్రత్తగా నిర్ధారించుకోవాలని సూచించారు.ఎక్కడైనా తేడా జరిగినా,క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్నా, వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తేవాలని అన్నారు.చెరువులలో వదులుతున్న ప్రతి చేప పిల్ల బతికేలా నాణ్యమైన చేప విత్తనాలను ఉత్పత్తి చేయిస్తున్నామని అన్నారు.నాణ్యమైన చేప పిల్లలను పెంచినట్లయితే మత్స్యకారుల ఉపాధి అవకాశాలు బాగుంటాయని ఉద్దేశ్యంతో అన్ని దశలలోనూ పకడ్బందీ పర్యవేక్షణ జరిపిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కాగా,ఒకే విడతలో అన్ని చేప పిల్లలను తెచ్చి వాటి నాణ్యతను సమగ్రంగా పరిశీలిస్తూ చెరువులలో వదిలేందుకు ఎక్కువ సమయం పడుతుందని, దీనివల్ల కొన్ని చేప పిల్లలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రెండు,మూడు విడతలుగా చేప పిల్లలను చెరువుల వద్దకు తరలిస్తూ,వాటి నాణ్యత ప్రమాణాలను సంఘాల బాధ్యులు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట చెరువులలో విడుదల చేస్తే బాగుటుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు.ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న అశోక్ సాగర్ చెరువు చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని,వివిధ చెరువులలో చెప్పక పెంపకానికి అవరోధంగా మారిన గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి,మత్స్యశాఖ జిల్లా అధికారి ఆంజనేయ స్వామి,మత్స్య కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## చింతల్ లో ఆయుధ పూజ నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు



కబురు న్యూస్ జీడిమెట్ల అక్టోబర్ 08



హైదరాబాదులోని చింతల్ ఆగ్రో వర్క్ షాప్ లో నిర్వహించిన ఆయుధ పూజలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆయుధాలను పూజించడం మన సంస్కృతి అని, ఆగ్రో సంస్థను లాభాల బాటలో తెచ్చేందుకు కృషి చేసేందుకు దేవుని కృప ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, ఆగ్రో వర్క్ షాప్ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08

వ్యవసాయ రంగం అభివృద్ధి సంక్షేమంపై మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాదులో నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్లు, ఆగ్రోస్ ఏండీలు, వ్యవసాయ రంగ నిపుణులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని లాభాల బాటలో పట్టించేందుకు ఆగ్రో సేవా సంస్థలు క్షేత్రస్థాయిలో రైతులను లాభాల బాటలో పట్టించేందుకు కష్టపడి పని చేయాలని మంత్రి తుమ్మల సూచించారని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ డైరెక్టర్ రాములు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు..




భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08



బాన్సువాడ డివిజన్లోని ఆయా గ్రామాల్లో మంగళవారం అట్ల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ఉదయాన్నే గునుక, తంగేడు పూలను సేకరించి బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పేర్చి ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలను భక్తితో కొలిచే పండుగ బతుకమ్మ పండుగని, మహిళలు ఎంతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని, చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకుంటామన్నారు.

## శ్రీ జగదాంబ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్08..



బోధన్ మండలం ఊట్పల్లి గ్రామంలోని శ్రీ జగదాంబ సేవాలాల్ అమ్మవారి ఆలయంలో శ్రీ లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం వేకువ జాము నుండే గ్రామంలోని మహిళలు, యువతులు, కాలనీ వాసులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కుంకుమార్చన, ధూప,దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంగ్తు నాయక్, నరేందర్, ఆర్.లింగం, డివి మధుకర్, పరశురామ్ (గొల్లె), నగేష్, వినోద్ నాయక్, మురళి, జెపి సుందర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలి.... మధు కుమార్

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08



బాన్సువాడ డివిజన్లోని 108,102 అంబులెన్స్ వాహనాల ద్వారా సేవలు అందిస్తున్న తీరును మంగళవారం ప్రోగ్రాం మేనేజర్ మధు కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబులెన్స్ లో ప్రధమ చికిత్స అందించడానికి ఉండాల్సిన పరికరాలను, రోగులకు తక్షణ వైద్య సాయం కోసం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి ప్రసాద్, లక్ష్మణ్, సంగాగౌడ్, రాము, శ్రీనివాస్ గౌడ్, తేజ, డివిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జ్ఞాన సరస్వతి అమ్మవారు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగె శంభు రెడ్డి దంపతులు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08

బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పరిగి శంభూ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు సంతోష్ శర్మ,విజయ్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శంబురెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు, చండీ హెూమం, సాముహిక కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్రనామ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడంతో పాటు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అల్పాహారం అందజేసిన వ్యాపారవేత్త

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 8



బాన్సువాడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త అర్థం శేఖర్ గుప్త తన జన్మదిన సందర్భంగా మంగళవారం పేదవారి కడుపునింపడానికి పట్టణంలోని రాజారామ్ దుబ్బ కాలనీలోని పేదలకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా హంగు ఆర్భాటాలు లేకుండా పేదవాడి కడుపు నింపడానికి తన వంతు కృషి చేసినట్లు ఆయన తెలిపారు.

కబురు KABURU TELUGU DAILY

బుధవారం అక్టోబర్ 09 2024

## హర్యానాలో బిజెపి గెలుపుపై కోర్టు ఎదుట న్యాయవాదుల సంబరాలు



**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,అక్టోబర్ 08 :**



ఇటీవల జరిగిన హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈరోజు వెలువడిన ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడం జరిగింది.బిజెపి విజయం పట్ల న్యాయవాదులు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట టపాకాయలు కాల్చి,స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ,నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దేశంలో అన్ని రాష్ట్రాలు విజయ డంబికా మోగిస్తుందని హర్యానాలో గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ చేసినటువంటి అభివృద్ధి పట్ల ప్రజలు విశ్వాసనీయతతో,అభివృద్ధి పట్ల ఆకాంక్షతో,దేశ భద్రత,దేశ సమగ్రత కై అభివృద్ధికి పట్టం కట్టారని అందరి అంచనాలకు మించి భారతీయ జనతా పార్టీని గెలిపించడం జరిగిందని తెలియజేశారు.ఎగ్జిట్ పోల్స్ సర్వేలను తలకిందులు చేస్తూ అక్కడి ప్రజలు బిజెపి ప్రభుత్వానికి పట్టడం పట్ల సంతోషాన్ని తెలియజేశారు.బిజెపిని గెలిపించిన హర్యానా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ కార్యదర్శి బిట్ల రవి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్,వసంతరావు రాజు,మాణిక్ రాజు,చిన్న నాయక్,వెంకటేష్,అరేటి నారాయణ, శ్రీమాన్,రవి తదితర న్యాయవాదులు ఈ సంబరాలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ భూమిపూజ



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 08 :**

నగరంలోని 36,43 వ డివిజన్ లో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతు కిరణ్ లు కలిసి మంగళవారం భూమి పూజా చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటేశ్వర్ బ్యాంకు కాలనీలో 10-లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.36 వ డివిజన్ రావోజీ సంఘం స్కూల్ వద్ద,43వ డివిజన్ సుభాష్ నగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్ కు రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు.నగర అభివృద్ధికి సుందరికరణకు తగిన నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు.గతంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణలో అన్ని నియోజకవర్గల అభివృద్ధికి కృషి చేయాలనీ పక్షపాతంగా కొడంగల్,ఖమ్మం,నల్గొండ కాకుండా నిజామాబాదు పైన కూడా దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అసలైన లబ్ధిదారులకు రేషన్ దుకాణాలు కేటాయించాలి

### ఆర్డీవో కార్యాలయానికి తరలి వచ్చిన గొట్టుముక్కల గ్రామస్తులు..



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 08 :**

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గొట్టుముక్కల గ్రామానికి రావాల్సిన రేషన్ దుకాణం గొట్టుముక్కల గ్రామానికి కాకుండా వల్లభాపూర్ గ్రామానికి కేటాయించడంపై గొట్టుముక్కల గ్రామస్తులు మంగళవారం నిజామాబాద్ ఆర్డీఓ రవికుమార్ కు ఫిర్యాదు చేశారు.తమ గ్రామానికి రావాల్సిన రేషన్ దుకాణాన్ని వల్లభాపూర్ గ్రామానికి కేటాయించడంపై,వాస్తవానికి గొట్టుముక్కల గ్రామానికి రావాల్సిన రేషన్ దుకాణాన్ని వల్లభాపురం కేటాయించడం వివాదాలకు దారితీస్తుందని గొట్టుముక్కల గ్రామస్తులు ఆరోపించారు.వల్లభాపూర్ గ్రామానికి అంటే గొట్టుముక్కల గ్రామ జనాభా ఎక్కువ అని,నిబంధన ప్రకారము గొట్టుముక్క గ్రామానికి రావలసిన రేషన్ దుకాణాన్ని అధికారులు పలు ప్రలోభాలకు లోనయ్యి,లోపాయికారి ఒప్పందంతో ఒప్పందంతో వల్లభాపూర్ గ్రామానికి చెందిన వారికి,కేటాయించడంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రేషన్ దుకాణా ప్రక్రియను పూర్తిగా రద్దుచేసి,సమగ్ర విచారణ జరిపి,అసలైన లబ్ధిదారులకు రేషన్ దుకాణం కేటాయించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల గ్రామానికి చెందిన రమేష్,మల్లేష్,సంతోష్ రేషన్ డీలర్ దరఖాస్తు కు చేసుకున్న మౌనిక,తదితరులు ఆర్డీవో రవికి ఫిర్యాదు చేశారు.

## 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను వర్తింపజేయాలి



**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 08 :**

2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను వర్తింపజేయాలని కోరుతూ,2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు సీఎం ముఖ్యసలహాదారులు వేంనరేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం లో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని,దీనివలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అదనపు భారం పడదని,తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు రెండు వేయిల కోట్లు జమ అవుతాయని, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా దాదాపు 15 రాష్ట్రాలు అమలు చేశాయని తెలిపారు.వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్,రాష్ట్ర నాయకులు వేణుగోపాల్,రవింధర్,పరమేశ్వర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ మేళా బ్రోచర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



**కబురు న్యూస్, నిజామాబాద్ అక్టోబర్ 8 :**

ఈ నెల 23 నుండి 27వ తేదీ వరకు స్వదేశీ జాగరణ మంచ్,స్వావలంబి భారత్ అభియాన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే స్వదేశీ మేళా బ్రోచర్లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యంగా ఐదు రోజులపాటు జరిగే ఈ మేళాలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించదగ్గదని,గ్రామీణ,పట్టణ ప్రాంత పెట్టుబడిదారులకు సదవకాశం అని ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ,స్వదేశీ జాగరణ మంచ్ సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగ నిపుణుల యొక్క వేదికని,దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ ప్రభావాలు,నూతన సరళీకృత విధానాలను వ్యతిరేకిస్తూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలవారికి ప్రయోజనాలు చేకూర్చేలా స్వావలంబన విధానాలు రూపకల్పన చేసేందుకే స్వదేశీ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా నిరంతరం ప్రజలను జాగృతపరచడానికి గాను ముఖ్యంగా వ్యవసాయం,చేనేత,వస్త్ర, హస్త కళలఉత్పత్తులు,సూక్ష్మ చిన్న తరహా పారిశ్రామిక రంగ ప్రోత్సాహకాలు,ఆయుర్వేదిక్,హొమియోపతి,ఫార్మా,మత్స్య,పాడి పరిశ్రమ,స్వయం ఉపాధిని ప్రోత్సహించే రంగాల స్టాళ్లు ఈ మేళాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వికసిత భారత్ లక్ష్యంగా కొనసాగుతున్న ఈ మేళాలో ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు,చర్చ సదస్సులు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.స్వదేశీ మేళా ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.బ్రోచర్ విడుదల కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని,ఎబివిపి ఇందూర్ విభాగ్ ప్రముఖ్ రేంజర్ల నరేష్,స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ డా.రాహుల్,ప్రతినిధులు,రోషన్,నవీన్, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నుండి లక్ష రూపాయల చోరీ

### బాన్సువాడలో బైక్ నుండి లక్ష రూపాయల చోరీ చేసిన దుండగులు

**కబురు న్యూస్,బాన్సువాడ,అక్టోబర్ 08 :**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన సమీయుద్దీన్ మంగళవారం కెనరా బ్యాంకు నుండి లక్ష రూపాయలు డ్రా చేసుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా,బ్యాంకు నుండి అతడిని వెంబడిస్తున్న దుండగుడు.సమీయొద్దీన్ పాల కోసం పాల కేంద్రం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆపి పాలు తీసుకుంటుండగా,పాల కేంద్రంలో అతడిని మాటల్లో ఉంచడంతో ఇంకొక వ్యక్తి ద్విచక్ర వాహనం నుండి లక్ష రూపాయలు దొంగిలించుకుని పోవడం చూసిన బాధితుడు నివ్వెర పోయారు.సమాచారాన్ని అందుకున్న పట్టణ సీఐ మండల అశోక్ సంఘటన స్థలికి చేరుకొని సంఘటనకు సంబంధించిన వివరాలను సీసీ ఫుటేజ్ పరిశీలించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే నడుచుకోవాలి....

### జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08**

బాన్సువాడ కల్కి చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకపోవడం దుర్మార్గమని మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షున్ని స్టేజి పైకి పిలిచిన ఎమ్మెల్యే ప్రస్తుత అధ్యక్షున్ని పిలవకుండా అవమానించారని, గతంలో సహకార మంత్రిగా చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పసుపుల పెద్ద సాయిలు, డైరెక్టర్లు నర్ర సాయిలు, నామాల శంకర్, నర్సింలు, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్08..**

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని 83 పోలింగ్ బూత్ లో నాయకులు ఇంటింటికి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.జె.పి అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్బంగా యువత బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బోధన్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బిజెపి నాయకులు రాజులదేవి పవన్, బోదు శ్రీనివాస్, ప్రకాష్, ఉప్పరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా హనుమాండ్లు చారి...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 08..**



బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా హనుమాండ్లు చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బోధన్ పట్టణంలోని స్వర్ణకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యక్ష ఎన్నికల్లో సంఘ సభ్యులు బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షునిగా బొప్పాపురం హనుమాండ్లు చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష భాధ్యతలు చేపట్టిన బొప్పాపురం హనుమాండ్లు చారి మాట్లాడుతూ స్వర్ణకార సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బోధన్ డిపోలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్08..**





బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని బోధన్ ఆర్టీసీ డిపోలో మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళా కండక్టర్లు, మహిళా అధికారులు రంగు రంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. అనంతరం డిపో ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ శ్రవణ్, సీఐ జానాబాయి, ఎస్టీఐ లక్ష్మణ్, ఏడిసి బీఎ రాణి, వెల్ ఫేర్ బోర్డు మెంబర్లు, మహిళా కండక్టర్లు, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని తీర్చండి...

## ఫతేపూర్ గ్రామస్తుల వేడుకోలు..



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్08..**
గ్రామంలో నీటి ఎద్దడిని తీర్చాలని ఫతేపూర్ గ్రామస్తులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గత 20 రోజుల నుంచి త్రాగు నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు వాపోయారు. ఎంపీడీవోకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## పోచారం దంపతులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్,08**
బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరో రోజు మహాలక్ష్మి అమ్మవారుగా జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి దంపతులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ మహిళల ఐక్యతను చాటుతుంది..

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

### ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 08**
తెలంగాణ మహిళలకు బతుకమ్మ గొప్ప పండుగ అని, పూలను దేవతలుగా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ పండగని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఒ.సి. లో జనహిత వారి సౌజన్యంతో తెలంగాణ జె.ఎ.సి. ఆధ్వర్యంలో బతుకమ్మ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో





బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వచ్చేసి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల కోసం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. బతుకమ్మ వేడుకలు, దసరా పండుగ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టీజీవో, టీఎన్జీవో ఉద్యోగులు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. పలు శాఖల మహిళా ఉద్యోగినులు పాల్గొనడం జరిగిందన్నారు.. మొదటి మూడు ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీజీవో అధ్యక్షులు దేవేందర్, సెక్రటరీ సాయి రెడ్డి, టీఎన్జీవో నాయకులు సంతోష్, శివకుమార్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంతోషిమాత ఆలయంలో ఘనంగా

## దేవి నవరాత్రి ఉత్సవాలు...

### మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన సంతోషిమాత

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08**
బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గల సంతోషిమాత ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంతోషిమాత మహాలక్ష్మి అవతారం గా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్యామ్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గుప్తా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి...జిల్లా కలెక్టర్

### ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్





**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 08**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు,సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని విడివిడిగా సంచుల్లో నింపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో పాక్స్ సి.ఈ.ఓ.లు, ఐకెపి కేంద్ర ఇన్చార్జి లు, వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లకు ధాన్యం కొనుగోళ్ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యంను పరిశీలించి సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని విడివిడిగా నింపాలని అధికారులకు సూచించారు.ప్రతీ సంచిపై సెంటర్ కోడ్, జిల్లా కోడ్ వేయడం జరుగుతుందని,కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, గన్నీ బ్యాగ్స్ తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రంలో టార్పాలిన్ అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేశాక ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలన్నారు. ప్రతీ సంచీపై యూనిక్ నెంబర్ వేయడం జరుగుతుందన్నారు. ఏదైనా వేరైటీ సమస్య ఏర్పడినపుడు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేయరాదన్నారు. ధాన్యం కొనుగోళ్ళ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా, విజయవంతంగా కొనుగోల ప్రక్రియ కొనుగోల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సహాయ పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి, సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భద్రత,సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### – సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావా..

### – కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష పాల్గొన్న కలెక్టర్,సీ.పీ..

**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 08 :**








అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రతా,సంక్షేమానికి ఎనలేని ప్రాధ్యాన్యత ఇవ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావా సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన ఆయా శాఖల జిల్లా అధికారులతో సమావేశమై పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్,అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు,కార్యక్రమాల గురించి కమిషన్ సభ్యులు పి.పి.వావా అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని,1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని కలెక్టర్ తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ,పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని అన్నారు.జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు,530 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని వివరించారు.కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వారి పిల్లలకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక చేయూతను ప్రభుత్వం తరపున సమకూరుస్తున్నామని తెలిపారు.కాగా,సఫాయి కర్మచారీలకు సంబంధించి జిల్లాలో గత 15 సంవత్సరాల కాలం నుండి ఎలాంటి అట్రాసిటీ కేసులు నమోదు కాలేదని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ కమిషన్ సభ్యుని దృష్టికి తెచ్చారు.2010 లో చివరి అట్రాసిటీ కేసు నమోదు అయ్యిందని,ఇద్దరు బాధితులకు నష్టపరిహారం సైతం ఇప్పించడం జరిగిందని తెలిపారుఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పి.పి.వావా మాట్లాడుతూ,మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు.వారి పునావాసానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు,వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు.క్రమం తప్పకుండా వారికి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ,వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని,బీమా సౌకర్యం,పీ.ఎఫ్,ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు.అంతకుముందు నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికులకు అమలు చేస్తున్న కార్యక్రమాలను,సేఫ్టీ కిట్లను పరిశీలించారు.కమిషన్ సభ్యుని వెంట కేంద్ర సామాజిక న్యాయ విభాగం సభ్యులు గిరేందర్ నాథ్,కోఆర్డినేటర్ చరణ్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



# ఊరెళ్తున్నారా ఐతే తస్మాత్ జాగ్రత్త

### – సెలవులకు ఊళ్ళకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి..

### – నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్..



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 08 :**
దసర పండుగ సెలవులకు ఊళ్ళకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం వేళ రద్దీ పేవర్లు,ఖాళీ సంచులు,పూల మొక్కలు హర్ ఏక్ మాల్ వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని,రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించాలన్నారు.శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం,రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుందన్నారు.ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండాలని,వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు,వృద్ధులు అపరిచితులు సమాచారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలని,విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదని,ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిదన్నారు.కాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని,తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు.పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణ కు సహకరించాలని,ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీ దగ్గర ఉంచుకోవాలన్నారు.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని,లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భీంగల్ లో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి

### సీఎం సలహాదారునికి వినతి పత్రం సమర్పించిన భూక్య చంద్రునాయక్..

**కబురు న్యూస్,నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 08 :**
భీంగల్ మండల కేంద్రంలో లో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా బంజారా సేవా సంఘ్ అధ్యక్షులు భూక్యా చంద్రు నాయక్ కోరారు.మంగళవారం సీఎం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేంనరేందర్ రెడ్డికి సచివాలంలో డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బంజారా సేవా సంఘ్ అధ్యక్షులు భూక్యా చంద్రు నాయక్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహం ను గత రెండు సంవత్సరాల క్రితం ఎత్తి వేయడం జరిగిందని ఆ వసతి గృహంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు.గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నసందర్భంగా ముఖ్య సలహాదారుడికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ విషయమై ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.గిరిజన ఆశ్రమ పాఠశాల వల్ల ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దినవారవుతామన్నారు.



# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు





**- రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు..**

**- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..**

**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 08 :**
ప్రస్తుత ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హెచ్చరించారు.ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు.వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో మంగళవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణతో కలిసి ఆయా శాఖల అధికారులతో,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలతో,రైస్ మిల్లర్లతో,ఐకెపి సీసీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా,పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల రైతులు ఇబ్బందులు పడినా,బిల్లుల చెల్లింపులలో జాప్యం చేసినా సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం,తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని,ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు.వాతావరణ పరిస్థితులలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్న దరిమిలా, వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో 12 వేల వరకు టార్పాలిన్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని,వారం రోజుల్లో మరిన్ని టార్పాలిన్లు జిల్లాకు రాజున్నాయని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు.ప్రస్తుత ఖరీఫ్ లో పెద్ద ఎత్తున వరి సాగు చేసినందున గతేడాదితో పోలిస్తే ఈసారి 60 శాతం ఎక్కువ పరిమాణంలో ధాన్యం దిగుబడులు సేకరించాల్సి ఉంటుందన్నారు.అలాగే సన్న రకం,దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ నేపథ్యంలో జిల్లాలో ఈసారి అదనంగా 150 ధాన్యం సేకరణ కేంద్రాలు కొత్తగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు.ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మెషిన్, ఆన్లైన్ లో వివరాల నమోదు కోసం టాబ్ లు సమకూర్చుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి వంటి అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకుని,ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలన్నారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించనున్నందున ధాన్యం సేకరించే సమయంలో ప్రైవేట్ మార్కెట్ కు చెందిన వ్యక్తుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే,సన్న రకం ధాన్యంలో దొడ్డు ధాన్యం కలువకుండా పకడ్బందీ నిఘా,పర్యవేక్షణ ఉంచాలన్నారు.కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలు పంపించడానికి ముందు బస్తాలపై ధాన్యం రకం,కొనుగోలు కేంద్రం కోడ్ నెంబర్ తదితర వివరాలను తప్పనిసరి రాయాలని సూచించారు.నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు.సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా,సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ,ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు.నాణ్యతా ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులను నష్టపర్చే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని,రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశమైనందున ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, డీఎస్ఓ అరవింద్ రెడ్డి,డీసీఓ శ్రీనివాస్,సివిల్ సప్లైస్ డీఎం రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం.. వ్యవసాయ సలహాదారు పోచారం

**- చేపలు చిన్న సైజు ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన పోచారం**





**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 08**
రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసి వ్యాపార రంగంలో కూడా రాణించేందుకు ప్రభుత్వం మత్స్య కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువులో మంగళవారం 100% సబ్సిడీతో చేప పిల్లల విత్తనాలను ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి చెరువులో చేప పిల్లల్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సలహాదారు ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ మత్స్యకారులకు దళారుల నుండి విముక్తి చేయడానికి ప్రభుత్వము 100% ఉచిత చేప పిల్లలను అందజేస్తుందని ఈ అవకాశాన్ని మత్స్యకార కులస్తులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో 26 వేల చెరువుల్లో 100% సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి చెరువులలో పెంచడం జరుగుతుందని, మత్స్య కార్మికుల సంక్షేమం కోసం తాను గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం చేపట్టిన పథకమే సబ్సిడీ చేపల పంపిణీ పథకం అన్నారు. కల్కి చెరువులో 85500 చేప పిల్లలను వేయడం జరిగిందన్నారు.మత్స్యకారులు స్థానికంగా కాకుండా ఇతర చోట్లకి వెళ్లి అమ్ముకునే విధంగా ద్విచక్రవాహనాలను, ఆటోలను, పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు..

**మత్స్య కార్మికుల కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.. సబ్ కలెక్టర్ కిరణ్మయి**

ప్రభుత్వము అందిస్తున్న ఉచిత సబ్సిడీ చేప పిల్లలను చెరువుల్లో వేసి మత్స్యకార కుటుంబాలు లబ్ధి పొందిఆర్థిక వృద్ధి సాధించాలన్నారు. మాజీ మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా తానుండగా మాజీ అధ్యక్షుడు అన్ని తానై వ్యవరించడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మత్స్య సంక్షేమ శాఖ అధికారి శ్రీపతి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గాదం సత్యనారాయణ, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నార్ల రవీందర్, నార్ల సురేష్ గుప్త, సాయిబాబా, అలిమొద్దీన్ బాబా,నార్ల ఉదయ్, దాసరి శ్రీనివాస్, శ్రావణ్, అఫ్రోజ్, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటేష్,హకీమ్, రఫీక్, కిరణ్,, నర్సుగౌండ, నాయకులు, మృత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ డిఎం



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 7**
బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ సరితా దేవి సబ్ కలెక్టర్ కిరణ్మయిని మర్యాదపూర్వకంగా కలిసి బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్డెంట్ బసంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన గమనాన్ని తెలిపేది భగవద్గీత



**కబురు న్యూస్,నిజామాబాద్ ఆధ్యాత్మికం,అక్టోబర్ 08 :**
మనుషుల జీవన విధానాన్ని,గమనాన్ని తెలిపేది భగవద్గీత అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు.శ్రీతుల్జా భవానీ మాతా మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్ తో కలిసి జగన్ ను శాలువతో సత్కరించి,భగవద్గీతను బహుకరించిన అనంతరం జగన్ మాట్లాడారు.గీతను అర్జునుడికే కాక సమస్త మానవాళికి శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించిన,అందించిన మహోపదేశమని తెలిపారు.మానవ జననం,మరణం మధ్య మనుషులు జీవించే జీవన గమనం సమాజానికి ఆధ్యాత్మికతను నేర్పిందని అన్నారు.ధర్మం,న్యాయం సమపాళ్లలో ఉంటేనే మానవసమాజ ఉన్నతి కొనసాగుతుందని గీతసారంలో విశిష్టత అని జగన్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు నరేష్ రెడ్డి,బలరాం,ప్రమోద్ న్యాయవాదులు పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోట దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు




**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 8**
బాన్సువాడ పట్టణంలోని కోటగల్లి కోట దుర్గమ్మ ఆలయాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలక్రిష్ణ, బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్,నసురుల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నందు పటేల్,మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్, యునుస్,తుమ్ సాయాగౌడ్, బాబు, భాను గౌడ్ తదితరులు

# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

## దసరాకు కాదు...దీపావాళికి అంటూ తమన్ పోస్ట్

కబురు సినిమా అక్టోబర్ 8..
రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్




ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.

# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్




కబురు సినిమా అక్టోబర్ 8..
మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్ప్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయదగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.

# వెంకీ మూవీ సీరియల్ పై శ్రీను వైట్ల ఆసక్తి




కబురు సినిమా అక్టోబర్ 8..
రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం. అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మానందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.



# రి-రీలీజ్‌లో 'తుంబాడ్' సెన్సేషన్..

## ఫస్ట్ రిలీజ్‌తో పోలిస్తే, మూడింతల వసూళ్లు


కబురు సినిమా అక్టోబర్ 8..
'తుంబాడ్'.. ఇప్పుడు భారతీయ సినీ ఇండస్ట్రీలో ఇదే సెన్సేషన్. స్టార్ హీరోలు, ఎలివేషన్స్, మాస్ సాంగ్స్, ఐటమ్ సాంగ్స్, కామెడీ ఇలా అన్నీ ఉన్న కొత్త సినిమాలే ఒక్కోసారి బాక్సాఫీస్ వద్ద ధమాల్ అంటున్న తరుణంలో ఆరేళ్ల తర్వాత రి-రిలీజ్ అయిన మూవీ రికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. నాలుగు వారాల్లో 'తుంబాడ్' రూ.31కోట్లకు (నెట్) పైగా వసూళ్లు సాధించింది. సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఇదే విషయాన్ని చెబుతూ వారాల వారీగా కలెక్షన్లు పంచుకున్నారు. మొదటి సారి విడుదలై రాబట్టిన కలెక్షన్స్‌తో పోలిస్తే, ఇది ఏకంగా మూడింతలు కావడం గమనార్హమని సినీ ట్రేడింగ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకూ దాదాపు 1.25కోట్లకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి.

### భారీ అంచనాలతో మధ్య రి-రిలీజ్..

సెప్టెంబరు 13న మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'తుంబాడ్' మొదటి వారం ఏకంగా రూ.13.44కోట్లు వసూలు చేసింది. ఆ ఊపును కొనసాగిస్తూ రెండో



వారం రూ.12.26కోట్లు రాబట్టింది. మూడో వారంలో రూ.4.70 కోట్లు, నాలుగో వారంలో 1.25కోట్లు వసూలు చేయగా మొత్తం రూ.31.65కోట్లు (నెట్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. గ్రాస్ కలెక్షన్ల పరంగా చూస్తే రూ.35కోట్లు దాటేసింది. రీ-రిలీజ్ సందర్భంగా 'తుంబాడ్' మూవీపై ప్రేక్షకులకు చూపించిన ఆదరణకు నటుడు సోహుమ్ షా ధన్యవాదాలు తెలిపారు. 'తుంబాడ్2' మొదలు పెట్టే ముందు ఇది తమకెంతో బలాన్ని ఇచ్చిందన్నారు. "మీరు చూపిన ప్రేమ, సహకారం వల్లే 'తుంబాడ్'లాంటి మూవీ వచ్చింది. ఇప్పుడు రెండో భాగాన్ని తీయడం మరింత సులభం చేసింది. ప్రస్తుతం మూవీకి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. స్క్రిప్ట్ పనులు కూడా చివరకు వచ్చాయి. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్తాం" అని అన్నారు.'తుంబాడ్' మూవీ మహారాష్ట్ర జానపద కథల నుంచి స్ఫూర్తిగా తీసుకుని తీర్చిదిద్దారు. వాస్తవ ప్రదేశాల్లో, నిజమైన వర్షం కురిసిన సమయంలోనే చిత్రీకరణ జరిగింది. రాహి అనిల్ బార్వే ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇక రీ-రిలీజ్ సందర్భంగా విడుదల చేసిన 'తుంబాడ్2' టీజర్‌లో విజువల్స్ చూపిస్తూ 'మళ్లీ ఆ ద్వారం తెరుచుకుంటుంది' అని ఓ వ్యక్తి చెబుతుండగా, ఓ చిన్నారి 'హస్తర్ మళ్లీ వస్తుందా' అని అడిగితే 'ప్రళయం.. ప్రళయం వస్తుంది' అంటూ చెప్పిన డైలాగ్స్ ఒళ్లు గగర్పొడిచేలా ఉన్నాయి.



# అసలు కథంతా పార్ట్-2లోనే ఉంది

## దేవర దర్శకుడు కొరటాల శివ వెల్లడి

కబురు సినిమా అక్టోబర్ 8..
కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా 'దేవర'ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి విజయాన్ని అందుకొని ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ నింపింది. దీనికి కొనసాగింపుగా పార్ట్ 2 రానుందని దర్శకుడు గతంలోనే ప్రకటించారు. తాజాగా కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర 2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దీంతో అభిమానుల అంచనాలు రెట్టింపయ్యాయి. పార్ట్ 2లో జాన్వీ పాత్ర అసాధారణంగా ఉంటుంది. ఆశ్చర్యపోతారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. సినిమా చూసే ప్రేక్షకులు సీట్ ఎడ్జికి వస్తారు. ఒక దర్శకుడిగా నేను పార్ట్ 2 విషయంలోనూ ఎంతో నమ్మకంగా, ఆసక్తిగా ఉన్నాను. కథలో అసలు మలుపు పార్ట్ 2లోనే ఉంది. ప్రతీ పాత్ర హైలో ఉంటుంది. ఎన్టీఆర్ అభిమానులందరికీ ఒక్కటే చెబుతున్నా.. పార్ట్1లో మీరు చూసింది 10 శాతమే.. రెండో భాగంలో 100శాతం చూస్తారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుంది. కొన్ని సన్నివేశాలు మీరు జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయి. ఈ విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. తారక్ నటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అతడు తన పాత్రకు జీవం పోస్తాడు' అని కొరటాల శివ 'దేవర 2' విషయంలో ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కూడా 'దేవర 2' గురించి మాట్లాడిన సంగతి తెలిసిందే. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్ 2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేసినట్లు చెప్పారు. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. మెరుగులు దిద్దాలన్నారు. కొరటాల శివ 'దేవర' కోసం ఎంతో కష్టపడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' ఇప్పటివరకు రూ.466 కోట్లు వసూలు చేసింది.త్వరలో రూ.500కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి
10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెలకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com